# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.12.09.2018.**

## కారు, ఆటోలు మరియు మోటారు సైకిళ్ళ చోరీలకు పాల్పడిన ఏడుగురు నిందితులు

## *వారి వద్ద నుండి 24 కేసుల్లో సుమారు రూ. 15.48 లక్షల చోరీ సొత్తు స్వాధీనం*

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాల నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు దొంగతనాల నియంత్రణ చర్యలో భాగంగా గస్తీని ముమ్మరం చేయడం జరిగింది. ముఖ్యంగా అంతర్‌జిల్లా, అంతర్‌రాష్ట్ర నేరస్థులు, పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు మరియు మోటారు వాహనాల దొంగతనాలకు పాల్పడే నిందితులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపధ్యంలో ది.12.09.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలోని వేరు ప్రదేశాల్లో ఆరుగురు నిందితులను మరియు ఒక జువనైల్‌ను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో వీరందరూ వేరు వేరుగా పార్కింగ్ చేసిన కార్లు, ఆటోలు మరియు మోటారు సైకిళ్ళను మారుతాళాలను ఉపయోగించి దొంగిలించినట్లు వెల్లడి కావడంతో నిందితుల్లో ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకుని, **<u>వారి వద్ద నుండి ఇన్నోవా కారు-1, ఆటోలు-2 మరియు మోటారు సైకిళ్ళు-21 మొత్తం సుమారు రూ.15.48 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

విజయవాడలోని వేరు ప్రాంతాలకు చెందిన ఏడుగురు నిందితులు చెడు సహవాసాలు, అలవాట్లకులోనై సులబంగా డబ్బు సందించి జల్సాలు చేయడానికి మోటారు వాహనాల దొంగతనాలను మార్గంగా ఎంచుకున్నారు. నిందితులు వేరు వేరుగా నగరంలో సంచరిస్తూ ఇళ్ళ ముందు, వాణిజ్య సముదాయల ముందు పార్కింగ్ చేసి, కార్లు, ఆటోలు మరియు మోటారు సైకిళ్ళను యజమానులు లేని సమయాన్ని ఆసరాగా తీసుకుని మారుతాళాలు ఉపయోగించడం ద్వారా వాటిని దొంగలిస్తారు.

**<u>నిందితుల నేరాల వివరాలు :</u>**

- ➡ విశాఖపట్నం జిల్లా మధురవాడ మండలం, రవెళ్ళపాలెం గ్రామానికి చెందిన పోతిన పవన్‌కుమార్ అలియాస్ పవన్ 20 సం॥ల పాత నేరస్థుడిని పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధి కానూరు సెంటర్ నందు అరెస్ట్ చేయడం జరిగింది. నిందితుడి లారీ క్లీనర్‌గా పని చేస్తూ సులబంగా డబ్బు సంపాదించేందుకు దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో పటమట పోలీస్‌స్టేషన్ పరిధి 100 అడుగుల రోడ్డులో సాయికృష్ణా గ్యారేజీలో పార్కింగ్ చేసిన ఇన్నోవా కారును, భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక ఆటోను మరియు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధి కొండపల్లి బి.కాలనీ సెంటర్‌లో ఒక టాటాఏసి ఆటోను దొంగిలించడం జరిగింది.
- ➡ యనమలకుదురు లంబాడీపేటకు చెందిన భక్యా సమ్‌రాజ్ అయిస్ నాయక్ 19 సం॥ల నిందితుడిని యనమల కుదురు సెంటర్ వద్ద అరెస్ట్ చేయడం జరిగింది. నిందితుడు ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, కృష్ణలంక పోలీస్టేషన్ పరిధిలో-1 మొత్తం 3 మోటారు సైకిళ్ళను దొంగిలించాడు.
- ➡ యనమలకుదురు లంబాడీపేటకు చెందిన ధరావత్ ధనుజయ్ 24 సం॥ల నిందితుడిని పటమట పోలీస్‌స్టేషన్ పరిధి చేపల మార్కెట్ వద్ద అరెస్ట్ చేయడం జరిగింది. ఇతను కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, గన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మొత్తం 2 మోటారు సైకిళ్ళు చోరీ చేయడం జరిగింది.
- ➡ యనమలదుదుకు పప్పులమిల్లు సెంటర్‌కు చెందిన గోపు సాయి తరుణ్ 19 సం॥ల నిందితుడిని అదే ప్రాంతంలో అరెస్ట్ చేయడం జరిగింది. ఇతను భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-3, టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-3, ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో-2 మరియు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మొత్తం 8 మోటారు సైకిళ్ళు చోరీ చేయడం జరిగింది.
- ➡ ఒన్‌టౌన్ ప్రాంతానికి చెందిన పసుపులేటి వెంకటనాగసాయి యస్వంత్ 19 సం॥ల నిందితుడిని కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి వారధి వద్ద అరెస్ట్ చేయడం జరిగింది. ఇతను పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో -1 మోటారు సైకిల్‌ను దొంగిలించడం జరిగింది.
- ➡ టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి గొల్లపాలెంగట్టుకు షేక్ సిద్ధిఖీ అక్బర్ అలియాస్ సిద్ధిఖి 19 సం॥లు అనే పాత నేరస్థుడిని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చిట్టినగర్ సెంటర్‌లో అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఇతను ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో పార్కింగ్ చేసిన మోటారు సైకిల్-1 దొంగిలించడం జరిగింది.
- ➡ కానూరు అశోక్‌నగర్‌కు చెందిన 18 సం॥ల జువనైల్ పోరంకి సెంటర్‌లో అరెస్ట్ చేయడం జరిగింది. ఇతను పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో-4, సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-2 మొత్తం 6 మోటారు సైకిళ్ళు దొంగిలించాడు.

దొంగతనాల నియంత్రణపై దృష్టిసారించి నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులకు నిందితుల గురించి అందిన పక్కా సమాచారం మేరకు ది.12.09.2018న 7 మందిలో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి, ఒక జువనైల్‌ను అదుపులోకి తీసుకోవడం జరిగింది.

--xx--